విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 10 మే 2024 8 పేజీలు

హ్యాండిస్తున్న చెవిరెడ్డి..?

- చెవిరెడ్డిని నమ్ముకొని మోసపోతున్నామంటున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు
- చేతులెత్తేసిన వైపాలెం, కనిగిరి అభ్యర్థులు
- చెవిరెడ్డితో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న బాలినేని, బూచేపల్లి
- నామమాత్రంగా ఎన్నికల నిధి ఇచ్చి చేతులు దులుపుకున్న చెవిరెడ్డి
- సీఎం దృష్టికి తీసుకెళ్లిన అభ్యర్థులు
- చంద్రగిరి నియోజకవర్గంపై ఉన్న ప్రేమ ఒంగోలుపై లేదంటున్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంటే ఓ బ్రాండ్‌గా భావించారు. సీఎంకు దగ్గరగా ఉంటారని... సీఎంకు నేరుగా ఎప్పుడైనా వెళ్లి ఏ పనైనా చేయిస్తాడని.. ముఖ్యమంత్రితో ఉన్న చనువుతో ఏ విషయాన్నైనా చెర్చిస్తాడని... డబ్బుల్లో కుబేరుడని... చెవిరెడ్డి ఒంగోలు ఎంపీగా పోటీ చేస్తే తమకు ఎన్నికల భారం దక్కుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు భావించారు. ఎన్నికల నిధి క్రింద కోట్ల రూపాయలు చెవిరెడ్డి ఇస్తారు. దానికి తోడు మేము కొంత కలుపుకొని ఎన్నికలలో నుంచి మేము బయటపడతాం... అని భావించారు... వైసీపీ క్రిందిస్థాయి నేతలు కూడా చెవిరెడ్డి ఎంపీ అభ్యర్థి కావడంతో ఖర్చులో ఎక్కడా వెనుకడుగు వేయరని... టీడీపీ అభ్యర్థులతో పోల్చుకుంటే రెట్టింపుస్థాయిలో ఓట్లు కొనుగోలు నుంచి మద్యం, విందులు, ఇతరత్రా ప్రచారం మోతమోగిపోతుందని అంతా భావించారు. చివరి నిమిషంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హ్యాండ్ ఇచ్చారని, పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ఉదాహరణకు కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పరిస్థితి దారుణంగా ఉంది. తనకున్న చిన్న చిన్న స్థలాలు సైతం అమ్ముకొని కొంత డబ్బు సమకూర్చుకున్నారని, దీనికి రెండు రెట్లు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కలిపి కనిగిరి నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపిస్తారన్న భరోసాలో ఆ నియోజకవర్గం వైసీపీ నేతలు భావించారు. మొదటిలో అదే ఉత్సాహం కన్పించింది. రాను రాను చెవిరెడ్డి ఆ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి దూరమయ్యారు. చివరకు ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థికి ఖర్చు చేస్తామన్న నిధులు కనీసం 50 శాతం కూడా ఇవ్వకుండా చెవిరెడ్డి చేతులెత్తేశారని ఆ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రచారంలోను, ఖర్చులోను ఎక్కడా వెనుకాడటం లేదు. దీంతో వైసీపీకి చెందిన సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ద్వితీయ, తృతీయ శ్రేణులు టీడీపీలోకి వలసలు వెళ్తున్నారు. వలసలను అరికట్టడంలో వైసీపీ అభ్యర్థులు నారాయణ కాని చెవిరెడ్డి కాని ఘోర వైఫల్యం చెందారన్న విమర్శలు లేకపోలేదు. చివరకు ఓట్లు, మద్యం కొనుగోళ్లలో కాని ఇతరత్రా ప్రచార ఖర్చులకు అవసరమైన మిగతా 2 లో...

ఒంగోలు పార్లమెంట్ ఈవీఎంలో

గ్లాస్ గుర్తు జనసేనది కాదు

- స్వతంత్ర అభ్యర్థికి కేటాయించారు..
- ఒంగోలు పార్లమెంట్‌లో జనసేన పోటీ చేయలేదు
- ఒంగోలు ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి మాగుంట వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు పార్లమెంట్‌కు ఎంపీ అభ్యర్థి జనసేన పార్టీ చేయడం లేదని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అయితే ఒంగోలు పార్లమెంట్ ఈవీఎం పాలెట్‌లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థికి ఎన్నికల కమిషన్ గ్లాస్ గుర్తును కేటాయించిందని తెలిపారు. జనసేన అభ్యర్థి పోటీ చేయలేదని, ఒకవేళ జనసేన అభ్యర్థి పోటీ చేసినట్లు గాజు గుర్తును చూసి ప్రజలు అభిప్రాయపడవద్దని తెలిపారు. జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై తాను పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేశారని, వారికి వివిధ గుర్తులు ఎన్నికల కమిషన్ కేటాయించిందని అన్నారు. దానిలో భాగంగానే ఒక ఇండిపెండెంట్ అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తు కేటాయించిందని, తనకు జనసేన పార్టీకి సంబంధం లేదని ఒక ప్రకటనలో విడుదల చేశారు. 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మూడు పార్టీల కూటమి అభ్యర్థిగా టీడీపీ గుర్తు సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి
- ఎంఎల్ నారాయణ
8 లో..

ఎన్డీఏ కూటమిదే విజయం

ఎన్నికల ప్రచారంలో వేగేశన

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎటువంటి సందేహం లేదని రానున్న ఎన్నికల్లో విజయ దుంఖా మోగించనున్నామని టీడీపీ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని చింతాయపాలెం, గణపవరం గ్రామాల్లో నరేంద్ర వర్మ రాజు ప్రచారానికి జనం అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానంటూ ప్రజలకు హామీలిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రానున్న సంకీర్ణ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉంటారన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడి వల్లనే రాష్ట్రాన్ని పునర్నిర్మించు కోవడం సాధ్యపడుతుందన్నారు. వేగేశన నరేంద్రవర్మరాజు అనే తనను ఎమ్మెల్యే, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష, జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మూడు పార్టీల అభిమానులు పాల్గొన్నారు.

త్రిముఖ పోరులో గెలుపెవరిదో..

- ప్రశాంత చీరాల నినాదంతో కరణం
- బీసీ కార్డుతో కొండయ్య
- చాప కింద నీరులా ఆమంచి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చీరాల నియోజకవర్గం తన విభిన్నతను చాటుకుంటున్నది. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో గెలుపు కోసం ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ వంతు చివరి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. మిగిలిన అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ప్రధాన పోటీ అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా కూటమి, మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పోటీ చేస్తుండటంతో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొన్నది.

ప్రశాంత చీరాల నినాదంతో వెంకటేష్

తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా 2019 ఎన్నికలలో వైకాపా అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను కరణం బలరామ కృష్ణమూర్తి ఓడించారు. ఆమంచి వైకాపా చీరాల నియోజకవర్గ సమన్వయ కర్తగా పని చేశారు. కొంత కాలం తరువాత కరణం ముఖ్యమంత్రి సమక్షంలో వైకాపాకు జై కొట్టడం ఆయన తనయుడు కరణం వెంకటేష్ చీరాల నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమింప బడటం అప్పటికే ఇక్కడ ఇంఛార్జిగా ఉన్న ఆమంచి పక్కనే ఉన్న పర్చూరు నియోజకవర్గంకు మారడం జరిగిపోయాయి. శాసన సభ్యునిగా కరణం బలరామ కృష్ణమూర్తి, సమన్వయకర్తగా తనయుడు కరణం వెంకటేష్‌లు చీరాల నియోజకవర్గంలో పనిచేస్తూ ప్రభుత్వ అధికారిక పనులు, పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లారు. ముఖ్యమంత్రి సహకారంతో చీరాల నియోజకవర్గానికి నిధులు కేటాయింప చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం వంటి పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ప్రశాంత వాతావరణం చీరాలలో కల్పించామని, వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించామని, అభివృద్ధి పనులు పూర్తి చేసి చీరాలను నమూనాగా తీర్చి దిద్దామని, ముఖ్యంగా ప్రశాంత వాతావరణం కల్పించామని తన గెలుపు నల్లేరుపై నడకేనని వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ అనుచరగణం భావిస్తున్నారు.

బీసీ కార్డుతో కొండయ్య

చీరాల నియోజకవర్గంలో రెండు మండలాలు చీరాల, వేటపాలెం ఉన్నాయి. ఓటర్లు రెండు లక్షల రెండు వేలకు పైగా ఉన్నారు. అందులో అత్యధికం బీసీ సామాజిక వర్గాల వారే. ప్రతి సార్వత్రిక ఎన్నికల ముందు బీసీలకే టిక్కెట్ ఇవ్వాలని స్థానిక నాయకులు సమావేశాలు నిర్వహించి డిమాండ్ చేస్తుంటారు. ఈసారి అలాగే ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. వైకాపా, కాంగ్రెస్ పార్టీలు అగ్రవర్ణాలకు అవకాశం కల్పిస్తే తెలుగుదేశం పార్టీ బీసీ సామాజికవర్గానికి చెందిన మద్దులూరి మాల కొండయ్యకు పోటీ చేసే అవకాశం కల్పించింది. కొండయ్య కూడా అసమ్మతి నేతలను బుజ్జగిస్తూ వారిని తన వైపు తిప్పుకుని ప్రచారంలో భాగస్వాములను చేశారు. భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల నాయకులు,

మిగతా 2 లో...

జోరుగా ఎన్నికల ప్రచారాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగియడానికి రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రధాన పార్టీలు మండలంలో దూకుడు పెంచాయి. సామాజిక వర్గాలవారీగా ఓట్లు రాబట్టుకునేందుకు ఎవరికివారు గ్రామాలలో ఇళ్లకు వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయా కుల సంఘాలకు ప్రాతినిధ్యం వహించే నాయకులను గుర్తించి వారితో ఆయా పార్టీల ముఖ్యనేతలు మంతనాలు కొనసాగిస్తున్నారు. ముమ్మర ప్రచార చేయడమే కాక క్షేత్రస్థాయికి వెళ్లి ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా ప్రచార వ్యూహాలను అమలు చేస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ తగ్గిన ప్రాంతాలపై ప్రత్యేకమైన దృష్టి సారిస్తున్నాయి. 2019 అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించిన జోష్ ఈసారి శ్రేణుల్లో కనిపించడం ఎన్నికల ప్రచారాలు చప్పగా సాగుతున్నట్లమే ఇందుకు నిదర్శనం. అభ్యర్థులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రచారం చేయడానికి సమయం లేకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకులపైనే ఆధార పడాల్సివస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో ఎక్కువగా ఓట్లు రాబట్టేందుకు ప్రధాన పార్టీలు తమదైన శైలిలో వ్యూహరచన చేస్తున్నాయి. ప్రచారానికి మిగిలిన సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పార్టీల నాయకులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తమ పరిధిలో ఓట్లు వేయించే నియోజకవర్గ నేతలతో పాటు మండల, గ్రామ స్థాయి నేతలకు ఎంతో కొంత ముట్టజెప్పి తమకు ఓట్లు పడేలా విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు పార్టీల ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే మరోవైపు ఓటర్లను ప్రభావితం చేసే వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

త్రిముఖ పోరులో గెలుపెవరిదో..

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రచారం చేశారు. మాజీ మంత్రి పాలేటి రామారావు, బాచిన చెంచు గరటయ్య, నాతాని ఉమామహేశ్వరరావు, ఎం.ఎల్.సి పంచుమర్తి అనూరాధ తదితర నాయకులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటూ తమ పార్టీకి కంచుకోట అయిన చీరాలలో బీసీల అండతో జయకేతనం ఎగురవేస్తామని భావిస్తున్నారు.తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం బహిరంగ సభ విజయవంతం కావడంతో రెట్టించిన ఉత్సాహంతో కూటమి శ్రేణులు పనిచేస్తున్నాయి.

- చాప కింద నీరులా ఆమంచి :

2009, 2014 ఎన్నికలలో విజయం సాధించిన మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ చాప కింద నీరులా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు చీరాల వచ్చి ఆమంచి కృష్ణమోహన్‌కు బీ ఫారం అందచేశారు. గత రెండు దశాబ్దాలకు పైగా రాజకీయాలలో ఉండి జడ్పీటీసీగా, ఎంపీపీగా, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా,నవోదయ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి అప్పటి అధికార తెదేపాకు మద్దతు తెలిపి 2019 ఎన్నికలలో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి కరణం బలరామ కృష్ణమూర్తి చేతిలో అపజయం పాలయ్యారు. అయినప్పటికీ తదనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తగా పనిచేశారు.వైకాపా అధినేత చీరాల అభ్యర్థిగా బీసీకి అవకాశం ఇవ్వనందున వైకాపా నుండి బయటకు వచ్చి చీరాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. చీరాల నియోజకవర్గంలో తనకు గల అనుచర గణంతో తాను ఎమ్మెల్యేగా చీరాలకు చేసిన అభివృద్ధితో తనను అభిమానించే ఓటర్ల దన్నుతో,వ్యక్తిగత చరిష్మాతో ఎన్నికలలో గెలుస్తానని ఆమంచి కృష్ణమోహన్,కాంగ్రెస్‌కు సీపీఐ, సీపీఎం మద్దతునిస్తుండటం ఆయనకు కలిసి వచ్చే అంశం కానున్నది.చీరాల నియోజకవర్గ ప్రజల తీర్పు ఎల్లప్పుడూ విలక్షణమే. 2024లో జరుగుతున్న త్రిముఖ పోరులో ఆమంచి విజయం సాధించి ఆనవాయితీ కొనసాగిస్తారా. సంక్షేమ పథకాలను అర్హులకు అందించి, ప్రశాంత చీరాల నినాదంతో ముందుకు వెడుతున్న కరణం వెంకటేష్ విజయం సాధిస్తారా. బీసీ కార్డుతో వినూత్న రీతి ప్రచారంతో కొండయ్య ఓటర్ల మనసు గెలుచుకుని విజయ ఢంకా మోగిస్తారో తెలియాలంటే జూన్ నాలుగు ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాలి.

సంక్షేమ పథకాలు పేరుతో వైసీపీ నాయకుల దోపిడీ

- చంద్రన్నతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి
- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగించారని, పేదల సంక్షేమ పథకాల పేరుతో వైసిపి నాయకులు దోపిడీ చేశారని, రాష్ట్రం చంద్రబాబుతోనే సర్వతోముఖ భివృద్ధి చెందుతుందని ఎన్డీఏ కూటమి ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి అన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలోని రాయి వారి పాలెం. బాపూజీ కాలనీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాలు పాలనలో రాక్షస పాలన నడిచిందని ఆరోపించారు. పేదలు సమస్యలు పరిష్కారం చేయాల్సిన ప్రజాప్రతినిధులు ఓట్లు వేసిన పాపానికి నానా ఇబ్బందులు కు గురి చేశారు. అభివృద్ధి పేరుతో పేదలు పై అధికమైన భారాలు వేశారు. నాడు నేడు పేరుతో పాఠశాలలు అభివృద్ధి శూన్యం. రాష్ట్రంలో ఐదు సంవత్సరాల్లో ఒక గ్రామాన్ని సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి చేయలేదు. ప్రజలకు మౌలిక సదుపాయాలు లేక త్రాగు నీరు. డ్రైనేజీ లు లేక ప్రజలు రోగాలు తో నానా ఇబ్బందులూ పడ్డారు. జిల్లా మంత్రి గా ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెం ప్రజలకు ఐదు సంవత్సరాల్లో ఏమి చేయలేదు. ఒక సారి అవకాశం ఇస్తే కొండేపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి హయాంలో రైతులకు రైతు భరోసా సకాలంలో అందలేదు. రాష్ట్రంలో రైతులు భూములు స్వంత భూములు అన్నట్లుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రైతులు పాస్‌బుక్‌లపై జగన్ బొమ్మ ఏంటి అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం చేసిన పనికి రైతులకు భూములు ఉండి బ్యాంకు లో రుణాలు మంజూరు కాలేదని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే టిడిపి పార్టీ తోనే సాధ్యం. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి గా చంద్రబాబు రాష్ట్ర బాధ్యతలు తీసుకునేలా ప్రజలు దీవించాలి. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొండేపి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా. వలస పక్షులను తరిమి కొట్టాలని ప్రజలకు స్వామి పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి. కొండేపి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మీ ఎమ్మెల్యే స్వామి ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్వామి ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్. ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు. మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్. టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర భవిష్యత్తు కోసం రేపు జరగబోయే ఎన్నికల్లో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండలం లోని కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాల్లో గురువారం టీడీపీ నాయకులు విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, మళ్లీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే తమ జీవితాలు బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. టీడీపీ మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి తెలుగుదేశం ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా, టీడీపీ నాయకులు డి మోహన్‌రెడ్డి, గుడంశెట్టి రవి, షేక్ నాయబ్‌రసూల్ (బడె), నన్నసాని ప్రసాద్, షేక్ దౌలత్, టి హరికృష్ణ, షేక్ మహబూబ్‌బాషా, చెన్నకేశవరెడ్డి, చావా వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్ పాల్గొన్నారు.

హ్యాండిస్తున్న చెవిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

డబ్బును చెవిరెడ్డి సమకూరుస్తారని నారాయణ యాదవ్ భావించారు. చివరకు అనుకున్న మేరకు డబ్బులు ఇవ్వలేదన్న ప్రచారం జరుగుతుంది. దీంతో నారాయణ చేసేది ఏమీ లేక ఎన్నికల్లో చేతులెత్తేశారన్న ప్రచారం నియోజకవర్గంలో వినిపిస్తుంది.

వైపాలెం, కొండేపి అభ్యర్థుల అసంతృప్తి

ఎన్నికల సమయం దగ్గరపడుతుంది. ఇప్పటికే ఒంగోలు, గిద్దలూరులో వైసీపీ, టీడీపీ అభ్యర్థులు డబ్బులు పంపిణీ చేశారు. వైసీపీ అభ్యర్థులు ఓటుకు మూడువేలు, టీడీపీ రెండు వేలు దాదాపు పంపిణీ పూర్తయింది. కొండేపి, యర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థులు ఆదిమూలపు సురేష్, చంద్రశేఖర్ యాదవ్ ఎంపీ అభ్యర్థి నుంచి కొంత డబ్బు వస్తుంది. తాము కొంత వేసుకొని ఎన్నికల్లో ఓట్లు కొనుగోలుకు చేపడదామన్న ఆశలు అడియాశలు అయ్యాయి. చెవిరెడ్డి మొదటిలో ఎన్నికల ఖర్చు క్రింద ఇస్తామన్న నిధులు ఇవ్వలేదని, యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ తమ అనుచరులతో చెప్పుకొని బాధపడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత నాలుగు రోజుల నుంచి అటు ప్రచారంలోను, ఖర్చులోను వెనుకబడ్డారని, నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. సహజంగా ఎంపీ అభ్యర్థిగా పోటీచేసే అభ్యర్థి ఎవరైనా ఎమ్మెల్యేలకు కొంత ఎన్నికల ఖర్చులకు నిధులు ఇస్తారు. పార్టీ కొంత సహకరిస్తుంది. ఈ రెండింటిని కలుపుకొని ఎమ్మెల్యే అభ్యర్థి ముందుకెళ్తారు. అలాంటిది చెవిరెడ్డి విషయంలో అనుకున్న మేరకు చెవిరెడ్డి సహకరించడం లేదని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. గత రెండు మూడు రోజుల క్రితం శింగరాయకొండ సమీపంలో తనకున్న స్థలాలను కూడా అమ్ముకొని ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. కొండేపిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. మంత్రి ఆదిమూలపు సురేష్ అయినప్పటికీ చెవిరెడ్డిపై సురేష్ కొండంత ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికల ఖర్చులకు ఎంపీ అభ్యర్థి పూర్తి స్థాయిలో సహకరిస్తారని భావించినట్లు సమాచారం. అయితే సీఎం టంగుటూరు వచ్చిన సందర్భంలో జరిగిన చిన్నచిన్న ఘటనలతో చెవిరెడ్డి కూడా కొండేపి నియోజకవర్గానికి దూరమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో చేసేది ఏమీలేక ఆదిమూలపు సురేష్ తలపట్టుకుంటున్నారు. ఎన్నికలు చివరిదశలో ఎంపీ అభ్యర్థి సహకరించకపోతే ఎలా అని సీఎం దృష్టికి సురేష్‌తో పాటు వైపాలెం అభ్యర్థి చంద్రశేఖర్, కనిగిరి అభ్యర్థి నారాయణ యాదవ్ తీసుకెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

చెవిరెడ్డిపై ఆధారపడని బాలినేని, బూచేపల్లి

వైసీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలినేని, దర్శి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే ఒంగోలు, దర్శిలో వైసీపీ అభ్యర్థులు ఓటుకు రూ.3వేల చొప్పున పంపిణీ చేస్తున్నారు. మరోపక్క టీడీపీ నుంచి ముఖ్య నేతలకు లక్షల రూపాయలు ఆశ చూపుతూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. క్యాడర్‌ను పూర్తి జోష్‌లో ఉంచుతున్నారు. క్యాడర్‌కు అవసరమైన మద్యం, డబ్బు, భోజనం ఏమి కావాలంటే అది అడిగినంత సప్లై చేస్తున్నారు. ఏమిటని పరిశీలిస్తే ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో సంబంధం లేకుండానే తన సొంత నిధులతో ఎన్నికల ఖర్చు బరాయిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం బాలినేని శ్రీనివాసరెడ్డికి ఇష్టం లేదు. మాగుంట కోసం ముఖ్యమంత్రిపైనే కొన్నిరోజుల పాటు అసంతృప్తి వ్యక్తం చేసి పోరాడారు. చివరకు చెవిరెడ్డికే సహకరించాలని ఆదేశించడంతో చేసేదేమీలేక బాలినేని సర్దుకు పోయారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు చెవిరెడ్డి జిల్లా కేంద్రానికి కొంచెం దూరంగానే ఉంటున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి నామినేషన్ సందర్భంగా తప్ప మిగిలిన సమయంలో ఎక్కడా ప్రచారంలో పాల్గొనలేదు. బాలినేని కూడా చెవిరెడ్డిని ఆహ్వానించలేదనడంలో కూడా సందేహం లేదు. దీంతో బాలినేని తన సొంత నిధులతోనే ఎన్నికల్లో ముందుకెళ్తున్నారు దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి కూడా తన సొంత నిధులతోనే ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. చెవిరెడ్డిపై ఏమాత్రం ఆధారపడలేదని సమాచారం. అయితే చెవిరెడ్డి అనుకున్న మేరకు నియోజకవర్గ అభ్యర్థులకు ఎన్నికల నిధిని సమకూర్చడంలో హ్యాండిచ్చారని తెలుస్తుంది.

సీఎం దృష్టికి సమస్య ?

ఒంగోలు పార్లమెంట్ పరిధిలో వైసీపీకి చెందిన పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఆర్థిక సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముందుగా అనుకున్నట్లు తమకు ఎన్నికల ఖర్చుకు అవసరమైన నిధులు సమకూర్చలేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

మన ఊరికి మన శివన్న

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని నమ శివాయపర గ్రామానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్పీ వైస్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నందిని గడపగడపకు ప్రచారం నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటలకు వస్తున్నట్లు జెసిఎస్ మండల కన్వీనర్ మేరవ సుబ్బారెడ్డి గురువారం తెలియజేశారు. మండలంలోని వైయస్సార్‌పి నాయకులు కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు హాజరై బాచటగా నిలవాలని అలాగే గ్రామ సచివాలయం కరివీనర్లు వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్లు జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీలు పంచాయతీ సర్పంచులు ఏఎంసీ డైరెక్టర్లు జిల్లా వివిధ శాఖల అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు వార్డు మెంబర్లు గృహసారథులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణీలకు మధ్యాహ్న భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనమును కురిచేడు లయన్స్ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం భోజన సదుపాయం కల్పించడం జరిగింది. లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ హాజరై సహాయ సహకారాలు అందించారు. ప్రతి నెల 9వ తేదీన జరుగు గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనమును దాతల సహాయముతో సుమారు 250 మందికి అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు జరుగు పరీక్షల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారు మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు పడుతున్నట్లు లైన్స్ క్లబ్ వారు గుర్తించి ప్రతినెల దాతల సహాయముతో వారికి మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో డాక్టర్ రవితేజ కుమార్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణ రావు మాజీ అధ్యక్షులు జేబీ రామారావు పోలేపల్లి అనంత వెంకట లక్ష్మీనారాయణ ఇందూరి వెంకట నర్సిరెడ్డి ఎలిశెట్టి రంగనాయకులు వెంకటస్వామి పి హెచ్ ఎన్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

హాజీ ముంతాజ్ బేగంకు నివాళి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్ సతీమణి షేక్ హాజీ ముంతాజ్ బేగం ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. షేక్ హాజీ ముంతాజ్ బేగం చాలిస్మ సందర్భంగా బుధవారం రాత్రి ఎమ్మెస్సార్ రోడ్డులోని చిన్న మస్తాన్ స్వగృహంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.బంధుమిత్రులు కుటుంబ సభ్యులు కలిసి ముంతాజ్ బేగం కు స్వర్గ ప్రాప్తి లభించాలని ఆత్మకు శాంతి కలగాలని అల్లాను వేడుకున్నారు. గురువారం ఉదయాన్నే ఈద్గా దగ్గర ఉన్న చిన్న మస్తాన్ ముంతాజ్ బేగం మహల్ కు చేరుకొని కుటుంబ సభ్యులు స్నేహితులందరూ ఆఫీస్ సాబ్ తో ప్రత్యేక దువా చేసి హాజీముంతాజ్ బేగం సమాధిపై పూలమాలతో సుందరంగా అలంకరించి గంధం చల్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మస్తాన్ కుటుంబ సభ్యులు షేక్ మస్తాన్ వలి, చోట బాబు, అల్లుడు మస్తాన్ బాబు, మనవడు అర్షద్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక గానుగ లోని 104 105 బూతుల పరిధిలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాను ఓటర్లకు చూపించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు చిట్టెంశెట్టి రామలక్ష్మి వంగపాటి బాల కాశమ్మ మాదిశెట్టి చిన్న లక్ష్మి, ఆళ్లచెరువు ధనలక్ష్మి వాళ్ల చెరువు వెంకటేశ్వర్లు గౌరీ సుస్మిత అజయ్ కుమార్ చెరుకూరి శ్రీనివాసరావు పావులూరి నారాయణస్వామి చౌదరి, చెరుకూరి హరికృష్ణ తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు టిఎన్‌టి యుసి మండల అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్ల అధ్యక్షులు బొడ్డు శంకర్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవి లత బాపట్ల చెరుకూరి వెంకటసుబ్బయ్య జనసేన మండల అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర రావులపల్లి సురేష్ పాల్గొన్నారు.

దద్దాల నారాయణను మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి గురువారం హెచ్ఎంపాడు మండల పరిధిలోని హనుమంతాపురం, వాలిచర్ల, వీరామపురం, హనుమంతునిపాడు పంచాయతీలలో మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంజు భార్గవి ఈవీఎం నమోనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం కొనసాగించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అలానే జగనన్న ప్రభుత్వంలో మహిళలకి పెద్దపీట వేశారని సంక్షేమ పథకాలను నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాలోకి జమ చేశారని అన్నారు.అలానే మహిళా పొదుపు సంఘాలకు చెప్పిన రుణమాఫీ చేశారని అన్నారు.మహిళలందరూ జగనన్నకు అండగా ఈ సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను తిరిగి అందరం ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.నా భర్త కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కు మరియు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, కనిగిరి ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు వాణిజ్య జనరల్ సెక్రెటరీ కస్తాల బాలాజీ, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ,వైస్ ఎంపీపీ శోభ, బెంజిమెన్, వైస్ సర్పంచ్ వెంకట్ రెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, ఆదినారాయణరెడ్డి,గొబ్బిళ్ళ శ్రీను,చింతం శ్రీను పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మరల సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నంద నవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని నందనవనం పంచాయతీకి చెందిన అగ్రహారం, చర్లపల్లి, కొత్తూరు, తలవారిపల్లి, గమలపాలెం, గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను మరియు ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు,ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారంరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, బంక నరసింహులు,డాక్టర్ గురుస్వామి,ఎస్కే కమల్, తాళ్లూరు మాల్యాద్రి, చిలక కొండలు, రాంబాబు, శ్రీను వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'కదిరి'

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్ పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాతృమూర్తి దశ దిన ఖర్మ గురువారం చెన్నపునాయుని పల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేకల శ్రీను, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఇర్ల వీరాంజనేయులు, కె వెంకటేశ్వర్లు, డాక్టర్ పెరుగు మురళి కృష్ణ, సర్పంచ్ షేక్ బుజ్జి, మేకల బాలు, పులిమి ఆదినారాయణ, కుక్కల తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

'అన్నా'కు అడుగడుగునా ఘనస్వాగతం

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు అడుగున ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుల విజయాన్ని కాంక్షిస్తూ వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పొదిలి, మార్కాపురం మండలాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. అన్నా రాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం తధ్యమన్నారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి భాస్కర్‌రెడ్డితో పాటు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక గెలిపించాలని ఓటర్లను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పశ్చిమ ప్రకాశం పై ప్రత్యేక దృష్టి పెట్టారని అందులో భాగంగానే 500 కోట్ల రూపాయల నిధులతో మెడికల్ కళాశాలను నిర్మించడం జరిగిందని అన్నారు. నా 15 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కడ ఒక్క రూపాయి కూడా ఎవరి దగ్గర తీసుకోకుండా పనిచేసి అన్ని వర్గాల ప్రజల నుండి ప్రశం సలు అందుకోవడం నాకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు.

బీసీల ద్రోహి జగన్

- ఐదేళ్ల పాలనలో బీసీలకు ఇచ్చింది శూన్యం
- బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాచగర్ల వెంకట్రావు

విశాలాంధ్ర-ఒంగోలు : బీసీల ద్రోహి జగన్ అని బిసి సంఘాల రాష్ట్ర నాయకులు రాచగర్ల వెంకట్రావు అన్నారు. ఒంగోలులోని భాగ్యనగర్ 3వ లైన్ నందు రాచగర్ల వెంకట్రావు నివాసంలో బీసీ సంఘాల నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాచగర్ల వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అలాగే గతంలో మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ చేసిన అభివృద్ధి ప్రజలందరికి తెలుసునని నేటి శాసన సభ్యుడు ఒంగోలు కు చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఈ ప్రకాశం జిల్లాలో బీసీలు అందరూ అభివృద్ధి చెందాలంటే అందరూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని కోరారు. ఈ ఐదు సంవత్సరాలుగా దాడులకు, హత్యలకు గురవుతున్న బీసీల కోసం తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి రాగానే బీసీ రక్షణ చట్టాన్ని అమలులోకి తెస్తామని మరియు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టినందున మన ప్రకాశం జిల్లాలోని బిసిలందరూ తెలుగుదేశాన్ని గెలిపించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 139 బిసి కులాల జేఏసీ చైర్మన్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చి బీసీలను అణగదొక్కి బీసీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేసినందుకు నిరసనగా జగన్ ప్రభుత్వం పోయి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే వరకు వినూత్నంగా నల్లదుస్తులు ధరించి తన నిరసన ను తెలియజేస్తూ ఈ జిల్లాలోని బీసీలందరు బీసీలను అభివృద్ధి చేయగలిగే తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించి బీసీల సత్తా చాటాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ళ గోపికృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత జగన్ ప్రభుత్వం లో యాదవుల మీద, బీసీల మీదా హత్యలు, దాడులు నిత్యకృత్యం అయ్యాయని కావున ఈ జిల్లాలోని యాదవులు మరియు బీసీలందరూ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ నాయకులు తుమ్మపూడి దొర, యాదవ నాయకుడు చల్లా హరి, బీజేపీ నాయకుడు మధు, వంకే రాఘవరాజు, రజక నాయకుడు వెంకటేశ్వర్లు, వడ్డెర నాయకులు చిన్నా, వెంకటేష్, వివిధ బీసీ కులసంఘ నాయకులు పాల్గొన్నారు.

నేను లోకల్..ఆశీర్వదించండి

ప్రచారంలో దూకుడు పెంచిన ఈదా

విశాలాంధ్ర-ఒంగోలు : నేను లోకల్ ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజక వర్గం ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం ఒంగోలులో యరజర్ల అయిన ఈదా సుధాకరరెడ్డి సొంత గ్రామంలో ఆయన ప్రచారం చేశారు. ఈదా మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఊరికి, నియోజకవర్గానికి సేవ చెయ్యాలని రుణం తీర్చుకోవాలని నేను ఎంపీగా పోటీ చేస్తున్న అని ఆయన చెప్పారు. మోదీ గురించి మాట్లాడుతూ ఆయన ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. కానీ ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వానికి మనం మళ్లీ ఓటు వేయకుండా బుద్ధి చెప్పాలని కోరారు.వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి ఒకసారి సంక్రాంతికి జాబ్ క్యాలండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. ఈ ప్రచారంలో ఉద్దండి మల్లికార్జున రావు, వుంగరాలు శ్రీనివాస్, తెలగలపూడి బుజ్జి, దేవి రెడ్డి ఆది నారాయణ రెడ్డి,సుదర్శి రవి కుమార్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

అన్నదాత పథకం ద్వారా రైతులకు యేటా రూ.20 వేలు

ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు యేటా రూ. 20 వేల రూపాయలు అందచేయటం జరుగుతుందని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు వివరించారు. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలని పంపిణీ చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని అందుకు ప్రతీ ఒక్కరూ మద్దతుగా నిలిచి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్డీఏ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్చార్జి కృష్ణారావుల సమక్షంలో గురువారం పట్టణంలోని 18వ వార్డులో పలు వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పవన్, హరి, మోహన్, లోకేష్, రేవంత్, ఉమా మహేష్, నవీన్, కాశి, ఇమ్రాన్, శ్రీరామ, పాడి శ్రీరామ్,డింపుల్, ఇర్ఫాన్, నాగార్జున రెడ్డి, రఫీ, ఆదిల్, పెద కాశి, అయ్యప్ప, రాజు, శివ, సురేష్, మహేంద్ర, మహేష్, చిన్న, గోపి, కిరణ్, ఇమ్మడి ఇసాక్, వై మోహన్ ఉన్నారు.

దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి జగన్

రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మొదటి స్థానంలో నిలిచారని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. స్థానిక కెబి రెసిడెన్సీలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు ఇంగ్లీష్ మీడియం చదువులు, అమ్మఒడి, బిసిలకు 56 కార్పోరేషన్లు, విద్యాదీవెన, ఇంటి వద్దకే ఫించన్‌లు, ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకతతో అమలు చేస్తున్న ముఖ్యమంత్రిని తాను ఇప్పటి వరకు చూడలేదన్నారు. అలాగే బాలినేని శ్రీనివాసుల రెడ్డి చాల మంచివారని, అందుకే ఆయన ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఒంగోలు ప్రజలు గెలిపించుకున్నారన్నారు. రెండు సార్లు మంత్రిగా చేసిన బాలినేని పేదలకు ఎల్లవేళలా అండగా నిలిచారన్నారు. బాలినేని మరళా గెలిస్తేరాష్ట్ర మంత్రి అయ్యి ఒంగోలును సుందర నగరంగా తీర్చిదిద్దుతారన్నారు. అలాగే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఒంగోలు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని,మానవత్వానికి మరోపేరు చెవిరెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికలలో వీరిఇరువురిని గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ఒంగోలు నగర కార్యదర్శి కటారి శంకర్, వైసీపీ బిసి విభాగం జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతి రావు, నాయకులు రావులపల్లి ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మరో కిమ్ జగన్ - వైసీపీది నియంత పాలన

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదగాని గురునాథం



విశాలాంధ్ర - ఒంగోలు : జగన్ మరో కిమ్ అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యులు మాదగాని గురునాథం ధ్వజమెత్తారు. స్థానిక ఎంపీఏ భవన్లో ఆయన గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. గురునాథం మాట్లాడుతూ జగన్ పాలనలో నో పెన్ అని, ఓన్లీ గన్ అని అన్నారు. ఆయన పార్టీలో ఇతర నాయకులు ఎవరికి తగిన గౌరవం ఎవరన్నారు. అతనిని భరించలేక పార్టీని వీడారు అన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి దగ్గర నుండి తనవరకు ఎంతో మంది నాయకులు జగన్ బాధితులమే అన్నారు. అమరావతి రాజధాని వద్దు అంటూ మూడు రాజధానులు ముద్దు అంటూ జగన్ చెప్పిన మాజీ మాయ మాటలకు మోసపోయామన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేశారే తప్ప ఒక కార్పొరేషన్కు నిధులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని తీసుకువచ్చి ఒంగోలు ఎంపీగా పోటీ చేయించడం దారుణం అన్నారు. ఆయన అవినీతి సొమ్మంతా ఎన్నికలలో గెలిచేందుకు ఉపయోగిస్తున్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని వచ్చే ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.

కదిరిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి మాజీఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరిబాబురావును ప్రజాప్రతినిధులు, వైసిపి ముఖ్య నాయకులు గురువారం శీలంవారిపల్లె కదిరి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వైసిపి అభ్యర్థులకు పోలింగ్ కేంద్రాలవారిగా వచ్చేఓట్లు అదేవిధంగా మండలంలో మెజారిటీ గురించి తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ గ్రామాలలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపీపై ప్రజలు నమ్మకం కలిగి అన్నివర్గాల ప్రజలు వైసీపీకి మద్ధతుగా ఉన్నారని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అదేవిధంగా వైసీపీ గెలుపు ఆవశ్యకతను వివరించాలని పోలింగ్ ఏజంట్ల నియామకంలో ఓటింగ్ ప్రక్రియలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, కెవిప్రకాశరావు, కదిరిపార్ధసారధి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసిపి ఎన్నికల ఇంచార్జి పాలగుళ్లమల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ఇరగని చలపతిరావు, కుక్కల తిరపతయ్య, గోను చంద్ర శేఖరరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, జి.రంగారెడ్డి, మునగాల నారాయణరెడ్డి, రమణారెడ్డి, యన్.నారాయణ, పులిశేఖర్, పద్మనాభం పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ ఓటర్లను అడ్డుకునే వారిపై కేసులు పెట్టండి

ఓటరు చైతన్య కరపత్రాలను ఆవిష్కరించిన చిదంబరం ఎంపీ తిరుమ వలవన్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ ఎస్టీలను ఓటు వేయకుండా అడ్డుకుంటే, అవాంతరాలు కల్పిస్తే, ఫలానా అభ్యర్థికి ఓటు వేయాలని, తమకు చూపించి ఓటేయాలని బెదిరించే వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని విముక్తి చిరుతల పక్షి (విసికె) జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ తిరుమ వలవన్ అన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు రూపొందించిన ఎస్సీ ఎస్టీ ఓటర్ల చైతన్య ప్రచారోద్యమ కరపత్రాలను శుక్రవారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో తిరుమ వలవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో ఈరోజుకూ ఎస్సీ ఎస్టీ ఓటర్లను అడ్డుకుంటున్నారని, ఎంపీ తిరుమ వలవన్ దృష్టికి తీసుకువెళ్లారు. 2024 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా మొత్తంలో 2183 పోలింగ్ స్టేషన్లకు గాను, 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా జిల్లా ఎన్నికల అధికారి గుర్తించారని, వీటిల్లో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఒక్క పోలింగ్ స్టేషన్ కూడా లేదన్నారు. అనూహ్యంగా ఎన్నికల కమిషన్ ఒక్క ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలోనే అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరిగే ఓటింగ్ను నూరు శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని ఆదేశించిందన్నారు. జిల్లాలోని ఎస్సీ రిజర్వుడు కొండపి, సంతనూతలపాడు ఎర్రగొండపాలెం నియోజక వర్గాలతో పాటు జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఎస్సీ ఎస్టీ ఓటర్లను గతంలో అడ్డుకున్న ఘటనలు జరిగాయన్నారు. జయప్రకాష్ నారాయణ కలెక్టరుగా ఉన్నప్పుడు కొరిశపాడు గ్రామంలో ఎస్సీ ఎస్టీలను ఓటుకు రానివ్వకుండా, రిగ్గింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే, మీరు కూడా రిగ్గింగ్ చేయండని జయప్రకాష్ నారాయణ సలహా ఇచ్చారన్నారు. 2014 ఎన్నికల్లో అప్పటి కలెక్టర్ జి.ఎస్.ఆర్.కె.ఆర్ విజయ్ కుమారుకు ఫిర్యాదు చేస్తే, కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండలంలోని రామాయపాలెంలో ఎస్సీ ఎస్టీలను తొలిసారిగా ఓటు వేయించారన్నారు. ఒకే సమస్యకు ఇద్దరు కలెక్టర్లు భిన్నంగా స్పందించారని నీలం నాగేంద్ర ఎంపీ తిరుమ వలవన్‌దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వి సి కె పార్టీ జాతీయ నాయకులు బాల సింగం, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్, విసికె పార్టీ అభ్యర్థులు చైతన్య ప్రసాద్, అంబటి కొండలరావు, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వేలూరి శ్రీనివాసులు, కాకుమాను రవి, బడుగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కులాల కుమ్ములాటలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు

- కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : బిజెపి, టీడీపీ,వైసీపీ,జనసేన నాయకుల కులాల కుమ్ములాటలో దేశం,రాష్ట్రం చిన్న బిన్నమవుతుందని రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు విమర్శించారు.గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ కులమతాలకు అతీతంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలను పొందుతుం దన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను బిజెపి ప్రభుత్వం అనగదొక్కుతోందని, రిజర్వేషన్‌కు అర్హులైన వారందరూ బీజేపీ పాలనతో విసిగొందారని ఆయన విచారం వ్యక్తం చేశారు.తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,వైసీపీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మలయ్యారని ఆయన విమర్శించారు.గతంలో చంద్ర బాబు నాయుడు భారత ప్రధాని మోడీని ఈ దేశం నుండి తరిమికొట్టాలని వేదికలపై ప్రజలను రెచ్చ గొట్టారని ఇప్పుడు మోడీ పాదాల వద్ద సాష్టాంగ నమస్కారం చేసి వారికి తొత్తులయ్యారన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో జనసేన పార్టీ తరఫున అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో తన అన్న చిరంజీవి తన తమ్ముడును ఆశీర్వదించి పిఠాపురం ప్రజలు పవన్ కళ్యాణ్‌కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసే జనసేన నాయకులు చిరంజీవి పార్టీలో చేరారని,పవన్ కళ్యాణ్‌కి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని అనడం సిగ్గుచేటు అన్నారు. రేపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ,వైసీపీ కన్నా ముందంజలో ఉందన్నారు. బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా జెడి శీలం,రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేను ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అర్జించామన్నారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమా వేశంలో సీపీఐ జిల్లా పొలిట్ బ్యూరో సభ్యులు పి. నాగాంజనేయులు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,సీపీఎం రేపల్లె ఏరియా కార్యదర్శి చిక్కాల మణిలాల్, కాంగ్రెస్ నాయకులు ఆలూరి నారాయణ, నాగాబాబు,అంబటి నాగేశ్వరరావు ఉన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ క్లబ్ మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో దాతల సహకారంతో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చటానికి నలభై రోజులు కొనసాగే విధంగా మజ్జిగ చలివేంద్రంను గురువారం రోటరీ సీనియర్ సభ్యులు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, ప్రోగ్రాం సమన్వయకర్త గడ్డిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మినరల్ వాటర్ చలివేంద్రం వద్ద మజ్జిగను 600 మందికి పంపిణీ చేసామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోట శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, కోమటి ఆంజనేయులు, తోకల కృష్ణమోహన్, స్థానికులు పాల్గొన్నారు.

బల్లికురవ ఎస్సైగా రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన ఎస్సైగా రవి శంకర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నాగ శివారెడ్డి పలు ఆరోపణలతో గురువారం సస్పెండ్ అయ్యారు.బాపట్ల రూరల్ ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై రవిశంకర్ రెడ్డి బల్లికురవ వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత మైన వాతావరణంలో ప్రజలు వారి యొక్క ఓటును స్వచ్ఛందంగా వినియో గించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు.

ఏలూరిని కలసిన ఎన్.ఆర్.ఐ టీడీపీ ప్రతినిధులు

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం,బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్.ఆర్.ఐ తెలుగుదేశంపార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేపట్టింది.అందులో భాగంగా ఏలూరి సాంబశివరావు పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పర్చూరులోని టీడీపీ కార్యాలయంలో ఎన్.ఆర్.ఐ టీడీపీ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఏలూరు సాంబశివరావు ఎన్.ఆర్.ఐ టీడీపీ విభాగం పోస్టర్ను ఆవిష్కరించారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యువతకు విదేశాలలో రాబోయే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఐ టీడీపీ సభ్యులు హామీ ఇచ్చారు.టీడీపీ అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గెలుపును ఎన్.ఆర్.ఐ ప్రతినిధులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి దాసరి రమేష్ బాబు,రాష్ట్ర టీడీపీ ట్రైనర్ డాక్టర్ పసుపులేటి పాపారావు,పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పర్చూరు టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా,పార్టీ అఖండ మెజారిటీ కోసం తెలుగుదేశం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏలూరి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభంజనంతో ఫ్యాన్ ముక్కలుగా విరిగి పోవడం ఖాయమన్నారు.ఐదేళ్లపాటు ప్రజలను మోసగించిన సీఎం జగన్ మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు.అన్ని వర్గాల ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో విసిగి వేసారారా న్నారు. ప్రజలంతా వైసీపీ విముక్త ఆంధ్ర ప్రదేశ్ కోసం రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో బిజెపి, జనసేన,తెదేపా కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరూ చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని అస్త్రంగా మలుచుకోవాలన్నారు.ప్రజలందరూ ఓటును సైకిల్ గుర్తుపై వేసి భారీ విజయాన్ని చేకూర్చాలని అభ్యర్థించారు.గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులే అన్నారు. ప్రజావేదిక కేవలం చంద్రబాబు నాయుడు కట్టించాడని కక్షతో దాన్ని కూలగొట్టి పరిపాలన మొదలు పెట్టిన జగన్ రెడ్డి ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపారన్నారు.జగన్ రెడ్డి వైసీపీ మేనిఫెస్టో నీ 99శాతం అమలు చేశామని మాట తప్పను మడమ తిప్పాడన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చేరికల పరంపర కొనసాగుతుంది.నియోజకవర్గంలో గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరుతున్నారు.వారికి ఎమ్మెల్యే ఏలూరి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నా రు. కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానని భరోసా ఇస్తున్నా రు.పలు గ్రామాలలో ప్రజలు తెదేపాలో చేరారు.

యద్దనపూడిలో ఇంటింటా టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి గ్రామంలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం,బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, టి.కృష్ణ ప్రసాద్‌లను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలు,వృద్ధులకు రూ.4000 పెన్షన్, వికలాంగులకు రూ.6000,ప్రతి మహిళకు నెలకు రూ.1500 వంటి సూపర్ సిక్స్ పథకాలను చెబుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. సూరిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,కనపర్తి భవ్య, తోటకూర కావ్య సూరిశెట్టి పున్నమ్మ నార్నె అలేఖ్య,రావూరి శారద ,బాచిన పూర్ణిమ,మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

టీడీపీలో కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల కేంద్రమైన బల్లికురవ ఎస్సీ కాలనీకి చెందిన పలువురు వైకాపాను వీడి సర్పంచ్ పందిరి అంజిబాబు ఆధ్వర్యంలో గురువారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు.వారిని గొట్టిపాటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.పార్టీలోకి చేరిన వారిలో కందుకూరి పేతురు,బొంత ఆరోన్,బొంత చిన్నబాబు, కందు కూరి సుబ్బారావు,తంగిరాల అశోక్,తంగిరాల తిరుపాలు,మట్టాకొయ్య సురేష్, గరినపూడి ఏసు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకోవాలి

- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల చిట్టి బాబు

విశాలాంధ్ర - చీరాల : ప్రజలు విచక్షణ కలిగి రానున్న ఎన్నికలలో అభివృద్ధి చేసే నాయకునికి ఓటు వెయ్యాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల చిట్టి బాబు అన్నారు.గురువారం చీరాల జంజనం కాంప్లెక్స్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అందిస్తే రాష్ట్రం శ్రీలంకలా మారుతుందన్న చంద్రబాబు వైఎస్ఆర్సీపీ మ్యానిఫెస్టోలో పథకాలు కాపీ కొట్టి సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మంచి చేస్తారని చెప్తున్నారని మోసం చేసే బాబును ప్రజలు నమ్మొద్దన్నారు. చీరాలలో ఉన్న ప్రతి కులాన్ని వేధించిన ఆమంచి నేను మారిపోయాను ఓటు వెయ్యాలని నియోజకవర్గ ప్రజల వద్దకు తిరుగుతున్నారని ప్రజలు గతంలో ప్రజలను వేధించిన తీరు మర్చిపోలేదని,మళ్లీ ఆమంచి అధికారంలోకి వస్తే మళ్లీ ప్రజలను వేధిస్తారన్నారు.ప్రజలకు మేలు చేసిన వైఎస్ఆర్సీపీకి ఆయన నిలబెట్టిన కరణం వెంకటేష్‌కి మద్దతుగా నిలవాలన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి ఎమ్మెల్యేగా ఉండగా అక్రమ కేసులతో ప్రజలను వేధించారని, కరణం బలరామ కృష్ణమూర్తి ఎమ్మెల్యే అయ్యాక చీరాలలో ప్రశాంత వాతావరణం కల్పించారన్నారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల చిట్టిబాబు,బీసీ ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి తాడిబోయిన లక్ష్మి ప్రసాద్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోసాల సుధాకర్,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలానీ,మండల బీసీ సెల్ అధ్యక్షులు పులి హరికృష్ణ,బుర్ల వెంకట సుబ్బారావు, పలగర్ల వెంకట సుబ్బారావు,బీసీ ఐక్య వేదిక రాష్ట్ర జనరల్ సెక్రటరీ తాడిబోయిన లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల స్ట్రాంగ్ రూములు పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, సెంటర్ స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి గురువారం పరిశీలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు, బ్యారికేడ్లు, సిసి కెమెరాలు వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పటిష్ట భద్రత కల్పించాలని అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సి హెచ్ శ్రీధర్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

- వైయస్సార్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి కిషోర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్,ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతిని గెలిపించాలని వైయస్సార్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి కిషోర్ తెలిపారు. విజయలక్ష్మీపురం ఎంపీ నందిగం సురేష్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెన్నేటి కిషోర్ మాట్లాడుతూ వైయస్సార్‌సిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాల అమలు జరగాలంటే వైయస్సార్‌సిపి ప్రభుత్వం వలనే సాధ్యం అన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన టీడీపీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సర్వీసులో ఉన్నప్పుడు 15 సంవత్సరాలు దళితులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. తెన్నేటి కృష్ణ ప్రసాద్ బీజేపీ ప్రతినిధిగా తెలంగాణలో ఉన్న అతనిని బాపట్లకు తీసుకువచ్చి టీడీపీ ఎంపీ టికెట్ ఇచ్చారాని జిల్లాలోని దళితులు అంతా ఆలోచించాలన్నారు. బిజెపి,టీడీపీ,జనసేన కూటమి అభ్యర్థి కృష్ణప్రసాద్ బాపట్ల ప్రజలకి అసలు తెలిదన్నారు. జిల్లాలో ఉన్న దళితులంతా ఏకతాటిపై నడిచి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడడానికి జిల్లాలో ఉన్న ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థులు గెలుపునకు కృషి చేయాలన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం

- ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : అభివృద్ధి యువత భవిష్యత్తు ప్రజా సంక్షేమం రైతు సాధికారిక తెలుగుదేశం పార్టీ ద్వారా సాధ్యమని రేపల్లె నియోజకవర్గం ఉమ్మడి టీడీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె రూరల్ మండలం రాజు కాలువ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే అనగానికి సంఘీభావం తెలిపి మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలంతా అష్ట కష్టాలు పడ్డారన్నారు నవరత్నాల పేరుతో ప్రజలను నట్టేయడం ముంచారన్నారు. వైసీపీ పాలనలో దోచుకో దాచుకో అన్న చందాన వ్యవహరించారని పేద మధ్యతరగతి బతుకులపై అధిక భారాన్ని పన్నుల పెంపుతో భారాన్ని మోపారన్నారు. రాజధాని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను చేశారని మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడగొట్టారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే యువత కోసం ఉద్యోగాలుతో పాటు ఉపాధి కూడా ఎన్డీఏ ప్రభుత్వం చూపించి వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బిజెపి నాయకులు ఆయా మండలాల అధ్యక్షులు టీడీపీలో వివిధ హోదాలలో ఉన్న జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు ఇటీవల టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం,అభివృద్ధే కూటమి లక్ష్యం

- రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రధాన లక్ష్యం అని ఎన్డీఏ కూటమి రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనగాని పాల్గొన్నారు. తొలుత గ్రామ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఎమ్మెల్యే అనగానికి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. భారీ జన సందోహం నడుమ ప్రచారంలో ఎమ్మెల్యే అనగాని ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమం కోసం పథకాలను అందిస్తామన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పాలనను తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, రాష్ట్రంలో అన్ని విధ్వంసాలేనని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అంటూ నమ్మి ప్రజలు అధికారం ఇస్తే వారిని దారుణంగా మోసం చేశారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. అలాగే జగన్ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని అన్నారు. తిరోగమనంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రంను మళ్లీ పురోగతికి తీసుకువచ్చే సత్తా గల నాయకుడు చంద్రబాబేనన్నారు. భావితరాల భవిష్యత్తుకు బాబే భరోసా అని చెప్పారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెంది భావితరాల భవిష్యత్తు ఉంటుందని, చంద్రబాబు సీఎం అయితే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మత్తి భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, కేసన రామకృష్ణ, తాతా ఏడుకొండలు, కేసన వాసు, ఖాదర్ బాబు, జనసేన నేత నరేష్ యాదవ్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

వడగాడ్పులతో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ పి. రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : పగటి ఉష్ణోగ్రతలు పెరిగి వడగాడ్పులతో ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో తిరగరాదని ఇంట్లోనే ఉండాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగులు, తలకు టోపీ రుమాలు కట్టుకోవాలని,తెలుపు రంగు ఉన్న కాటన్ దుస్తులు ధరించాలన్నారు. తరచూ నీటిని తాగాలన్నారు. వేసవిలో వృద్ధులు, గర్భిణులు, బాలింతలు ఎండలో తిరగరాదన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఏదైనా తాగాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలోకి వస్తే తల తిరగడం వాంతులు వంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగవచ్చన్నారు. ముఖ్యంగా 70 నుంచి 80 సంవత్సరాలు దాటిన వారి ఆరోగ్య పరిస్థితిని గమనించుకోవాలన్నారు. ప్రస్తుతం వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు 47 నుంచి 48.3 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. వడగాడ్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మృతి చెందే అవకాశం ఉందని, మరణాల నివారణపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యం, టెంట్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల కొరకు ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షల ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలకు పూర్తయ్యేలా చూడాలన్నారు. వడగాడ్పులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పెంపుడు జంతువులు, పక్షులు, పశువుల కొరకు గ్రామాలలో ఉన్న 310 నీటి కుంటలను నీటితో నింపాలని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించామన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మౌలిక సదుపాయాల పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ జే మధుబాబు సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం బి ఎల్ వో లు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు తప్పకుండా ఉండాలన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తర్వాత కావాల్సిన ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సమన్వయంతో అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఏ ప్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పోగుల శేషగిరిరావు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని చెట్టిచర్ల గ్రామంలో గురువారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనివద్ద నుండి 12 క్వాటర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి నరసింహారావు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం కలిగి ఉండడం, విక్రయించడం చట్ట రీత్యా నేరమని, అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రోజులు పాటు

మద్యం షాపులు బంద్

విశాలాంధ్ర-కొమరోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు మూతబడనున్నాయి. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

తాగునీరు సమస్యలు లేకుండా చూడాలి: ఎంపీపీ అంజమ్మ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపిపి నలమలపు అంజమ్మ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి కొత్త తీర్మానాలు లేకుండా సమావేశం నిర్వహించారు. మౌలిక సదుపాయలు పై చర్చించినట్లు ఎంపీపీ తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ యాదాల రత్నభారతి, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఐఓఆర్డి బివివి కుమారి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు కార్యదర్శులు,వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షాలెంరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు అరుంధతి నగర్‌కు చెందిన షాలేము రాజ్ నల్గొండ వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. జనసేన టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు షాలేమ్ రాజ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన కార్యకర్త శాలెం రాజు మృతి చెందటం టంగుటూరు మండల జనసేన పార్టీకి తీరని లోటు అని అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో సంప్రదించి శాలెం రాజు కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందిస్తామని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగరాజు వెంకటకృష్ణ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బొడ్డువానిపల్లెలో వైసీపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-కొమరోలు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నాగార్జున రెడ్డిని వైసీపీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎంపీపీ కామూరి అమూల్య శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొమరోలు మండలంలోని బొడ్డువాని పల్లె గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ కామూరి అమూల్య శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేపి నాగార్జునరెడ్డిని, అలాగే ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని బలపరిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేపించి గెలిపించాలని తెలిపారు. వైసిపి మరోసారి అధికారంలోకి వస్తే ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరవారిపల్లె గ్రామ సర్పంచ్ బోయిల్ల కాశమ్మ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బిజినెస్ కరస్పాండెంట్‌ల సేవలు అమోఘం

విశాలాంధ్ర-ముండ్లమూరు : బ్యాంకు ఖాతాదారులకు నిరంతరాయంగా, నిష్పక్షపా తంగా బిజినెస్ కరస్పాండెంట్లు అందిస్తున్న సేవలు అమోఘమని పెన్షన్ దారులు కొనియాడుతు న్నారు. మండలంలోని ఈదర పంజాబ్ నేషనల్ బ్యాంకు పరిధిలో గల గ్రామాల్లో సంబంధించి బిజినెస్ కరస్పాండెంట్‌గా 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న నాగమల్లి అంకమ్మ నిజాయితీతో బ్యాంకు ఖాతాదారులకు సేవ లు అందిస్తున్నారు. ప్రభుత్వం ఈ నెలలో పెన్షన్ సొమ్మును ఖాతాదారుల బ్యాంకు ఖాతాలో వేయడంతో వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలను గుర్తించిన బిజినెస్ కరస్పాండెంట్ నాగమల్లి అంకమ్మ నేరుగా వారి ఇంటి వద్దకు వెళ్లి నగదు అందజేయడం జరిగింది. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, వృద్ధులు వికలాంగులు, అంకమ్మ చేస్తున్న సేవలను కొనియాడుతున్నారు.

టీడీపీలోకి వలసల జోరు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని రావిగుంట పల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలు గురువారం కంచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు పువాడీ వెంకటేశ్వర్లు,ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు. వారికి పచ్చ కండవులు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కనిగిరి ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి లకు సైకిల్ గుర్తు పైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపు -అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్

విశాలాంధ్ర-మార్కాపురం : ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే - అభివృద్ధికి మలుపు అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ అన్నా రు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృతంగా పర్య టించి ఓటర్లను కలుసుకొని తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో ఇసుక, మట్టి, మద్యం మాఫియా రాజ్యమేలు తుందని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్తానని పదేపదే చెప్పిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని నిజంగానే అప్పులు ఊబిలోకి ఎక్కడికో తీసు కెళ్లారని వ్యంగంగా అన్నారు. గతం లో ఎన్నడలేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగాయని, దీంతో సామాన్యులు చివరకు మధ్యతరగతి ప్రజలు సైతం కొనుగోలు చేయలేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నా రు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వ హ యాంలో భవన నిర్మాణ రంగం పూర్తిగా సంక్షోభంలోకి కూరుకుపో యిందని, ఫలితంగా ఈ రంగాన్ని నమ్ముకుని పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు జీవనోపాధి కోల్పోయి అన్నమో రామచంద్ర అంటూ బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెజారిటీ ఎంపీ సీట్లు ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకొ స్తానని బిరాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికల అనంతరం మోడీ దగ్గర మోకరిల్లిపోయారని విమర్శించారు. మే 13వ తేది జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో పర్యటించిన సయ్యద్ జావిద్ అన్వర్‌కు ప్రజలు స్వాగతం పలికారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కలెక్టర్ పి. రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పార్లమెంట్ నియోజకవర్గం,అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు వేసుకునే అవకాశం ఉందన్నారు. పౌరులంతా సామాజిక బాధ్యతగా భావించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఎన్నికల కమిషన్ ధృవీకరించిన 12 రకాల ఫోటో గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకు వెళ్లాలన్నారు. ఓటర్లకు ముందస్తుగానే స్లిప్పులు పంపిణీ చేశామన్నారు.ఓటర్లు ధైర్యంగా తమ ఓటు వేసేలా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం కల్పించామని తెలి పారు.పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా చర్యలు తీసుకున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రత కల్పించామ న్నారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చ న్నారు.ప్రజాస్వామ్యంలో ఇది ఓటర్ల పండుగ అని 5 ఏళ్లకు మాత్రమే వచ్చే పండుగలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. ఓటు అనేది చాలా పవిత్రమైన బాధ్యత, ప్రలోభాలకు గురై ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దు. పాలకులను నిర్ణయించే గొప్ప అవకాశం ఓటర్లకే ఉంది. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని కలెక్టర్ కోరారు.

సంక్షేమ పథకాల రథసారథి జగన్‌ను ఆదరించండి

- వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీనవర్గాల ప్రజల కు పార్టీలకు అతీతంగా అంది స్తున్న జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావ లసిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవస్థానం వద్దనుండి కనిగిరి రోడ్డు మీదుగా మమ్మీ డాడీ సెంటర్ వరకు మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగా లంటే వైసీపీ అభ్యర్థులు ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల ఫ్యాన్ గుర్తు ఓటు వేసి వేయించి గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డిలు పాల్గొన్నారు.

కనిగిరిలో టీడీపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని19వ వార్డులో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ వైసిపి అరాచక పాలన వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధి కారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, కనిగిరి సంపూర్ణ అభివృద్ధి చెందాలన్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయాలన్నారు. కాబట్టి ప్రజలందరూ సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉగ్ర మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికి నమూనా ఈవీఎం తో ఓటు వేసే ప్రక్రియను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్. పీర్ల మస్తాన్ వలి, అహమ్మద్, జిలాని, పులిహార్, నజీర్, సోఫా జిలాని, ఐ. వి. నారాయణ, ఖాసింసా, ఫిరోజ్,వాజిదా, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

బాధినేనిపల్లెలో ముత్తుముల తనయుడు ప్రచారం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బాదినేనిపల్లె గ్రామంలో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి గురువారం ఉదయం బాధినేనిపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్ రెడ్డి గారికి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాస రెడ్డి గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘన సమాచారం ఇవ్వాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్

విశాలాంధ్ర - బాపట్ల : పోలింగ్ సమయంలో కోడ్ ఉల్లంఘన పరిస్థితులు ముందుగా గుర్తించి సమాచారం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల రెండవ దశ శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉంటే తక్షణమే ఆర్వోలకు లేదా సాధారణ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని పరిమళ సింగ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు సంబంధిత దస్త్రాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ బాషా చెప్పారు. 12వ తేదీన ఉదయం 9 గంటలకు మీకు కేటాయించిన నియోజకవర్గంలోని రిసెప్షన్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు. తదుపరి పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ చేసే ప్రక్రియను గమనించాలన్నారు. పి. ఓలు, పోలింగ్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా గుర్తించి మీ దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు, పరిశీలించాల్సిన 18 అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, నోడల్ ఆఫీసర్ పీవీ రమణ, ఎల్.డి.ఎం శివకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిరహిత పాలనే లక్ష్యంగా పని చేస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గంట అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అవినీతిరహిత పాలనే లక్ష్యంగా పని చేస్తానని ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గంట అంజిబాబు స్పష్టం చేశారు. గురువారం అంజిబాబు నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఇండియా కూటమి బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జేడీ శీలం, బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తాను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిస్తే అవినీతి రహిత పాలనే లక్ష్యంగా సమా సమాజాన్ని నిర్మిస్తానని హామీఇచ్చారు. ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని కూడా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రతినిధులను నియమించి ప్రతి నెల పేదలకు పంపిణీ చేస్తానన్నారు. తెలుగుదేశం, వైసీపీ పార్టీలు రెండు కుమ్మక్కైకపట రాజకీయాలు చేస్తు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి నడిపించాలంటే బాపట్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. .జేడీ శీలం గత 28 సంవత్సరాలు నుండి ఉమ్మడి జిల్లాలలో వేల కోట్లు రూపాయలు నిధులుతో అభివృద్ధి చేశారన్నారు. ప్రజా పాలన అందించడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం ఔతుందని క్షేత్రస్థాయిలో రాష్ట్రం అభివృద్ధి కాలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కడానికి మాత్రమే పరిమితమయ్యాడని క్షేత్రస్థాయిలో నిజంగా పథకాలు కూడా ఏ ఒక్క మహిళకి అందలేదని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా మహిళల అభ్యున్నతి కానీ ప్రజల మంచి చేకూర్చే ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన వెల్లడించారు., కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మక్కయి రాష్ట్రాన్ని దోపిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఉన్నా ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షుడు రాజా, మండల పార్టీ అధ్యక్షుడు పల్లపట్ల శంకర్ రెడ్డి, ఎస్వీఆర్ కుమార్, రోశయ్య, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి : మతోన్మాద బిజెపిని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవనంలో కనిగిరి నియోజకవర్గ సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్ అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలిపించి ప్రధాన మంత్రి మోదీకి బుద్ధి చెప్పాలన్నారు. దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసే బిజెపి ప్రభు త్వం ప్రమాదకరమని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు కారు చౌకగా విక్రయిస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని జతకట్టిన పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూడా ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం నేర్పిస్తారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు లేవని, పరిశ్రమలు లేక ఉపాధి కరువై నిరుద్యోగులు, రైతులు వలస బాట పట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, కార్యవర్గ సభ్యులు షేక్ మౌలాలి, పోతల ప్రభాకర్, సిఎస్పురం మండల కార్యదర్శి ఎస్కేవై పెద్ద మస్తాన్, కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు, సీపీఐ సీనియర్ నాయకులు బ్యంగి సుబ్రహ్మణ్యం ప్రసంగించి కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సీపీఐ నాయకులు ఎస్కె మౌలాలి, తిరుపాలు, డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, గుజ్జుల బాలిరెడ్డి, మీరావాలి ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, ఏఐవైఎఫ్ నాయకులు పుట్ట సుబ్బారావు, వెంకట్ రెడ్డి, భాస్కర్ రావు, షరీఫ్, గౌస్, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు కమిషనర్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం చంద్రబాబుతోనే సాధ్యం

- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : యువత స్వర్ణాంధ్ర కల నెరవేరాలన్న, అవిభక్త అంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం జరిగి యువతకు ఉద్యోగవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గురువారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి నుంచి చీరాల గడియార స్తంభం సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చీరాలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బిసి డిక్లరేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, యువత భవిష్యత్ బాగుపడాలంటే, చేనేత కార్మికులకు నూలు మీద సబ్సిడీ రావాలన్న, చీరాల అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చీరాలలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానన్నారు. రోడ్ షో లో కొండయ్యాకు తెలుగుదేశం శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. కొండయ్య కావాలని కొండయ్య రావాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జా హేమలత, సూరగాని లక్ష్మి, గొడుగులు గంగరాజు, మువ్వల వెంకటరమణ, దుర్గాప్రసాద్, ఎమ్.ఆర్.ఎఫ్ రమేష్, తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు బూత్ కన్వీనర్‌లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి...

విశాలాంధ్ర - బాపట్ల : ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జై భారత్ జాతీయ కార్యదర్శి లోకనాథ్ అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయ దగ్గర ఏర్పాటు చేసిన జస్ట్ ఓట్ క్యాంపెయిన్‌లో భాగంగా సిగ్గులేదా, శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భారత్ సంస్థ గత 15 సంవత్సరాలుగా సామాజిక భాద్యతతో దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అవినీతి రహిత పాలన కావాలంటే ముందుగా ప్రజల్లో మార్పు రావాలని రాబోయే ఎన్నికల్లో ధన ప్రవహాన్ని అడ్డుకొని నిజమైన ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు అందరం కలిసి కట్టుగా పని చేయాలని మన సమాజాన్ని బడాబాబుల, దోపిడీ దారుల, పెత్తందారుల చేతుల నుంచి కాపాడుకోవల్సిన భాద్యత మనదే అన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ ముస్లిం రివల్యూషనరి కో-కన్వీనర్ ఖద్దిసి రెహమాన్, జైభారత్ జస్ట్ ఓట్ రాష్ట్ర కార్యదర్శి మీసాల రాము, ఒంగోల్ జిల్లా కన్వీనర్ సాలార్, తిరుపతి జిల్లా చీఫ్ కన్వీనర్ విజయ్ కుమార్, సత్య శోధన సంస్థ నాయకులు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

'కరణం' గెలుపునకు సిద్ధం

విశాలాంధ్ర - చీరాల : మన చీరాలలో మన కరణం గెలుపు కోసం మేమంతా సిద్ధమని ది చీరాల బులియన్ జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. చీరాల ముంతావారి సెంటర్‌లో ఎన్.వి.ఎస్, ఎస్.జే.అర్ కళ్యాణ మంటపంలో ది చీరాల బులియన్ జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రజలందరు ఆశీర్వదించాలన్నారు. వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జిగా చీరాల అభివృద్ధికి కృషి చేశానని వ్యాపారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, తులాబంధు సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, బొలిశెట్టి స్వామి నారాయణ, రామకృష్ణ, పచ్చిపులుసు వెంకటస్వామి, అమర ఆంజనేయులు, షణ్ముఖ శ్రీనివాస్, ఆనంద్, రాజేష్, శ్రీనివాస్, పెంటేల వెంకటేశ్వరావు, అక్షింతల శ్రీనివాసరావు, సురేష్, పెంట్యాల మల్లికార్జున, మనలూరి బద్రీనాథ్, చిన్ని లీలాధరరావు, రాజా, శ్రీరామ్ వేణుగోపాల్, కాకరపర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

గూడవల్లి ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : టీ.ఆర్.సి ప్రభుత్వ ఐటిఐ గూడవల్లిలో 2024 -25 సంవత్సరానికి అర్హులైన విద్యార్థులను దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్యాం ప్రసాద్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. రెండు సంవత్సరాల కోర్సుగాను ఫిట్టర్ 60 ఎలక్ట్రికల్ 40 డ్రాఫ్ట్ మాన్ సివిల్ 24, ఒక సంవత్సరం డీజిల్ మెకానికల్ కోర్స్‌కు 48 సీట్లకుగాను ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్టు ఆయన తెలిపారు. ఆన్‌లైన్‌లో ఐటిఐ ఏపీ గవర్నమెంట్ ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు 7702400570. 9398650408.9491185900 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.